వింత వావి వరుస తెలుగు నేల... (ఆట వెలది)

ఒరుల గొల్వ నేర రామ నామము వీడి
తునెడి పేద వాడు పోత రాజు;
కవన పోర్లు గెల్పు శ్రీనాథ తన బావ
వింత వావి వరుస తెలుగు నేల

here, శ్రీనాథ is also intended as "సిరి కి నాథుడు".

both పోతన and శ్రీనాథుడు are remarkable characters in the history of తెలుగు సాహిత్యం. రెండు భిన్న ధ్రువాల వంటి వీరి మధ్య చుట్టరికం, దానిని అల్లుకొని ఉన్న రసవత్తరమైన గాథలు (remember "సిరికిం జెప్పడు..." మీద శ్రీనాథుని హేలన and పోతన జవాబు చెప్పిన తీరు), ఎంతో అందమైన పద్యాలు, like "బాల రసాలసాల నవ పల్లవ కోమల కావ్యకన్యకన్..." —ఇవన్నీ కూడా, పోతన శ్రీనాథులు సమకాలికులు కాదు అన్న వాదనకు బలి అవుతాయి.

here, i chose to find the contrast in their way of life rather than in the argument that they r not contemporaries. isn't it interesting that శ్రీనాథుడు had to become a "హాళికుడు", something he used to look down upon "పేద పోత రాజు".

---

ఉత్పలమాల: "ఎక్కడి సాహితీ సభలు, చర్చలు, గోష్ఠులు, పద్య పూరణల్..."

ఎక్కడి వారమైన, మది కల్గెడి చక్కని భావపుంజమున్
చుక్కల పెంట "ఈ-మెయిలు" బంపిన నిండును సాహితీ నిధుల్;
నిక్కము గాకపోదు మన ఈ "తెలుసా" కల! సాటి రావు పే
రెక్కడి సాహితీ సభలు, చర్చలు, గోష్ఠులు, పద్య పూరణల్

"తెలుసా" stands for "తెలుగు సాహిత్యము" e-mail group.

---

ఆటవెలది - "వేడి కంటి నీరె వరము మనకు" !!
recalling the song "పాడుతా తియ్యగా చల్లగా..." in "మూగమనసులు",

గుండె మంట లారెడి కన్నీళ్ళె కన్నీళ్ళు
ఉండవమ్మ ఉండవమ్మ చాన్నాళ్ళు....

another song, this time, from a recent film called "గులాబి" says,

నీ కష్టంలో నేనూ ఉన్నాను
కరిగే నీ కన్నీరవుతాను!
చెంపల్లో జారి, నీ గుండెల్లో చేరి,

నీ ఏకాంతంలో ఓదార్చాలాను

"వెన్నెల్లో ఆడపిల్ల" నవల చివరి వాక్యములో కథానాయకుడి కన్నీటి చుక్క says something like this.

"all these days, i have been staying inside u, sharing your joys and sorrows. today, a strong emotion rising inside you is throwing me out. dear friend! if my separation gives you solace even for a minute, i shall consider my life worthy".

and now, my పూరణ, based on these thoughts.

రగులు గుండె వీడి, అదరు చెంపల జారి
మదిని శాంతపరచు కంటి నీరు
చెలిమ వెతలు దీర ఆవిరౌ చెలికాడు
వేడి కంటి నీరె వరము మనకు

---

తేటగీతి - భార్య ప్రక్కన చోటిచ్చి బైట నిలిచె

మిగులు వెత నిండిన మదితో సీత నిలువ
ప్రేమతో జేర దీసెడి మాట రాని
విభుడు రామచంద్రుడకటా! అనలమునకు
భార్య ప్రక్కన చోటిచ్చి బైట నిలిచె :-(